

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వానికి పుట్టగతులుండవు

-చేవెళ్లలో ర్యాలీకి భారీగా తరలివచ్చిన ఉద్యమకారులు
-ఉద్యమ కారులను అణుగదొక్కుతున్న ప్రభుత్వంకు బుద్ధి చెప్పాలి
-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు న్యాయం
-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, దేశమోళ్ల ఆంజనేయులు, కోదండరామ్ తదితరులు

**చేవెళ్ల, జూలై 30, ప్రభాతవార్త**

ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులన ప్రభ్వుం విస్మరిస్తుందని, ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వంకు పుట్టగతులుండవని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును నిర్వహించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ చేవెళ్లలో తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు దేశమోళ్ల అంజనేయులు,రాష్ట్ర అద్యక్షుడు చీమ శ్రీనివవాస్‌లు అద్వర్యంలో నిర్వహించిన బారీలో పాల్గోన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎందరో నాయకులు రాజకీయ భరిష్యత్తును ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశారని,తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ఏ ఒక్కనాయకుడు ప్రస్తుతం ప్రభుత్వంలోలేరన్నారు.తెలంగాణ రాష్టానికి నీళ్లు,నిధులు, నియమకాల విషయంలో జరుగుతున్న అన్యాయంను నిలదీశామన్నారు.ఎందరో నాయకులు తమ రాజకీయ భవష్యత్తును వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్నారన్నారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లుగా తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనిపించనీ నాయకులు కెసిఆర్ చుట్టు చేరి మంత్రులగా, ఏమ్మెల్యేలుగా పదవులను అనుభవిస్తున్నారన్నారు. తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రభుత్వం అందలమెక్కించిందన్నారు.తెలంగాణ రాష్టంఏర్పాటుతో కెసిఆర్ కుటంబం మాత్రమే లబ్ది పోందిందన్నారు. తెలంగాణ సమాజానికి బర్రెలు,గోర్రెలు,చేపలను అందించి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రేస్ పార్టీ అదినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్టంను ఇచ్చారని,కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాద్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులందరూ ముందుండి ప్రజలను చైతన్యం చేసి దోంగలను తరిమికోట్టి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణలో మంత్రులుగా, ఎమ్మెల్యేలకుగా చేసుకోవాలన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు కోదండరామ్, యాలాల మహేశ్వర్‌రెడ్డి, ఉద్యమకారుల ఫోరం జిల్లా సోషల్ మిడియా కార్యదర్శి బేగరి రాజు, దప్పు చందు, ఎండి.ఖలీల్, పాండు, కర్కెమల్లేష్, వెంకటేష్, రవీందర్, జనార్దన్, వినోద్ కుమార్, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, అరుణ్‌కుమార్,డి.క్రిష్ణా, బాల్‌రాజ్, శ్రీకాంత్‌రెడ్డి,అంజనేయులు, కళాకారులు శివ, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం...సెక్యూరిటీ గార్డ్ దుర్మరణం

**నందిగామ జూలై30,ప్రభాతవార్త :** నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతిరెడ్డి గూడ వెళ్లే దారిలో టి టైం హోటల్ ముందు పాత జాతీయ రహదారిపై లారీ మోటర్ సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో శ్రీనివాస చారి (40) అనే వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలైనాడు.నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం...చౌదరిగూడెం మండలం గుంజల్ పాడు గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాస్ ,నందిగామ మండల శివారులో గల క్రీయోటివ్ పాలీప్యాక్ పరిశ్రమలో సెక్యూర్టీగార్డుగా పని చేస్తున్నాడు.రోజు మాదిరి శనివారం రాత్రి విధుల నిమిత్తం మోటర్ సైకిల్‌పై వస్తుండగా మార్గమధ్యలో ఉన్న టీ టైం హోటల్ వద్ద ముందు వెళ్తున్న లారీ ఎలాంటి ఇండికేటర్ లైట్లు వేయకుండా లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా యూటర్న్ తీసుకోవడంతో వెనక నుండి వచ్చిన మోటర్ సైకిల్‌ను ఢికొట్టింది.ఈ ప్రమాదంలో శ్రీనివాస్ తలకు బలమైన గాయలై అక్కడిక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు.లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడవడంతోనే ప్రమాదానికి కారణమైనట్లు పేర్కొన్నారు.ఈ సంఘటనపై మృతుని భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

# పంటల కాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు

-అన్నదాతలు జాగ్రత్తలు పాటించండి
-అప్రమత్తతే శ్రీరామరాక్ష

**ధారూర్ జూలై30,ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన వర్షాలతో పొలంలో పనులు ఊపందుకున్నాయి. రైతులు,కూలీలు ఉదయం లేచినప్పటి నుండి పొలం పనుల్లో నిమగ్నమవుతున్నారు.పంటను కాపాడుకోవాలనే తాపత్రయంలో ప్రమాదాలను పట్టించుకోవడం లేదు.కొన్ని సందర్భాల్లో అనుకోని ప్రమాదాల బారిన పడుతున్నారు. విద్యుతాఘాతం, పాములు, విష పురుగుల వంటివి రైతు కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.పనుల ఒత్తిడిలో చిక్కుకోవడం అయితేనేమి,ఏమి జరగదులే అన్న నిర్లక్ష్య ధోరణి వల్లే ఇలాంటివి జరుగుతున్నాయని ముందస్తుగా మేలుకోవడంతో ప్రమాదాల నుంచి బయటపడవచ్చని వివరిస్తున్నారు.చిన్నపాటి నిర్లక్ష్యానికి తాను బలి అవడమే కాకుండా కుటుంబ సభ్యులకు తీరని శోకం ఎదురవుతుం దని అన్నదాతలు మేలుకోవాలని వ్యవసాయ అధికారులు అంటున్నారు.

**పురుగు మందు ప్రమాదకరం**

పంటల చీడపీడల నివారణలో పురుగుమందుల పిచికారి తప్పనిసరి, పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించకుంటే అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంది.ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.మందులు అవసరమైనప్పుడే కొనుగోలు చేయాలి వీటిని ఇంట్లో నిల్వ ఉంచడం మంచిది కాదు.

**చేతితో మందు కలపవద్దు**

పురుగు మందులను పిచికారి చేసేటప్పుడు చేతులకు గ్లోజులు,ముక్కుకు గుడ్డ కట్టుకోవాలి,చాలా మంది రైతన్నలు తెలిసో,తెలియకో మందులను చేతితో కలుపుతున్నారు.ఇది మంచి పద్ధతి కాదు.



మోటర్ స్టార్టింగ్ చేస్తున్న రైతు దృశ్యం

పిచికారి చేశాక చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలి పిచికారి సమయంలో బిడిలు,సిగరేట్లు తాగరాదు,పొగతో పాటు రసాయ నాలు లోనికి వెళ్లే ప్రమాదం ఉంది.ఎదురుగాలులు వీచేటప్పుడు మందులను పిచికారి చేయకూడదు,గాలికి వ్యతిరేక దిశలో పిచికారి చేయాలి

**నాటు వైద్యం వద్దు**

పొలానికి వెళ్లేటప్పుడు చేతిలో కర్ర వెంట తీసుకువెళ్లాలి,రాత్రిపూట టార్చిలైట్లు,కాళ్లకు చెప్పులు వేసుకుని వెళ్లితే మంచిది,అనుకొని ఘటనలు ఎదురై,ఊహించని రీతిలో పాముకాటుకు ప్రథమ చికిత్స చేయించాలి,పాము కరిచిన ప్రదేశానికి పైబాగాన రెండు అంగులాల దూరంలో తాడు లేదా బ్యాండేజ్‌తో గట్టిగా బిగించాలి,వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి విషానికి విరుగుడు చికిత్స చేయించుకోవాలి,నాటు వైద్యాన్ని నమ్ముకుంటే ప్రాణం మీదకు తెచ్చుకున్నట్లే రైతన్నలు,ఈ జాగ్రత్తలు పాటించి ప్రమాదాల బారి నుంచి బయటపడి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలి

**మోటార్ల వద్ద ఆత్రుత వద్దు**

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో బోర్లు,బావుల నీటిని పంటలకు పారించేందుకు విద్యుత్తు వినియోగం తప్పనిసరి అయింది. పంటలను కాపాడుకోవాలనే తాపత్రయం రైతన్నలను పురుగులు పెట్టిస్తోంది.ఎండుతున్న పొలాలను తడిపేందుకు మోటారు వేసి నీరు పారించాలనే ఆత్రుతతో ప్రమాదాల బారిన పడుతున్నారు. స్టార్టర్లు బిగింపు మోటారు కనెక్షన్ మరమ్మతులు,ట్రాన్స్‌ఫార్మర్లు వేసే సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

స్టార్డర్లు,మోటార్లకు మూతలు బిగించాలి విద్యుత్తు నేరుగా స్టార్టర్లకే సరఫరా అయ్యేలా ఉంచవద్దు,ఫీజులను తప్పనిసరిగా అమర్చుకోవాలి,తీగలు తెగి ఉన్నా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు లైన్‌మెన్ లేదా విద్యుత్ శాఖ హెల్పర్ సాయంతో విద్యుత్తు సరఫరా నిలిపివేసి సరి చేయించుకోవాలి,మోటారు స్విచ్ వేసేటప్పుడు చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్తు బోర్టులు సరి చేయించుకోవాలి వర్షంతో తడిగా మారితే చేతికి తొడుగులు,కాళ్లకు చెప్పులు తప్పక ధరించాలి



మందు పిచికారి చేస్తున్న రైతు

# బడుగులను అక్కున చెర్చుకున్న నేత సిఎం కెసిఆర్

-సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
-పల్లెబాట పర్యటనలో ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



సమస్యల పరిష్కరంలో సుడిగాలి పర్యటన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ జూలై30,ప్రభాతవార్త :**
బడుగు,బలహీన వర్గాలకు ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా వెనకబడిన వర్గాలకు ఎంతో లబ్ధి చెకూర్చిన నాయకుడు సిఎం కెసిఆర్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం నందిగామ మండలంలో పల్లె బాట కార్యక్రమంలో భాగంగా చాకలిధని గుట్ట తండా, తాటిగడ్డ తండా,ధన్‌సింగ్ తండా,నాట్కో క్వార్టర్స్,రంగాపూర్, సత్వేంద్రి గూడ, మేకగూడ,సంఘిగూడ,ధర్మా తండా,కొయిల్‌బావి తండాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు.ఆయా గ్రామాలలో ప్రజల,రైతల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేడు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి ఒక్క కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధిపొందుతున్నారని అన్నారు.రైతులు,ప్రజలు ఆధైర్యపడోద్దని ముచ్చటగా మూడోసారి సిఎం కెసిఆర్ అధికారంలోకి వస్తారని దీమా వ్యక్తం చేశారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**ప్రజలందరూ సంతోషంగా ఉండాలి**

సమస్యల పరిష్కారంలో భాగంగా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తాటిగడ్డ తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సెవాలాల్ మహారాజ్,దుర్గామాత ( మేరమా యాడి )లకు ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణలోని ప్రజలందరూ సంతోషంగా ఉండేలా దీవించమని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,రాంబల్ నాయక్, రాజ్యలక్ష్మి,కంకంటి మంజులారెడ్డి,సర్పంచ్‌లు ఎనుగోండ రమేష్ గౌడ్,జెట్టావత్ రాజు నాయక్,ఎంపిటిసి రామావత్ రాజు నాయక్,బిఆర్ఎస్ నాయకులు తులసి రాం విస్లావత్ గోపాల్,జెట్టావత్ విజయ్ నాయక్,జెట్టావత్ శ్రీను నాయక్,ముడావత్ రవిందర్,జెట్టావత్ వినోద్ నాయక్,గోవు రవి కుమార్, తోట భాస్కర్ ,చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్ నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్,జింకల చంద్రశేఖర్,గోవు నర్సింలు,కల్వకోలు శేఖర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,ఆవుల ఆంజనేయులు,మేకం రాజు,కుమ్మరి వెంకటేష్,కృష్ణ ముదిరాజ్,శ్రీశైలం, వెంకటేష్, మోహిన్,సంఘిగూడ నర్సింలు,ఎండి ఖాదర్,అజిం ,నజీర్,నాయకులు కార్యకర్తలు,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడను మున్సిపాలిటీలో కలపవద్దు



ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందజేస్తున్న మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌడచర్ల వెంకటేష్, మహిళలు, యువకులు.

-ఎమ్మెల్యే యాదయ్యను కోరిన టిఆర్ఎస్ నాయకులు

**శంకర్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త:**
జన్వాడ గ్రామాన్ని ఎట్టి పరిస్థితుల్లో మున్సిపాలిటీలో కలపవద్దని మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌడచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళలు, యువకులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యాదయ్య తనకు మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని కలపకుండా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తమకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు కృజ్ఞతలు తెలిపారు. కాగా అంతకు ముందు జన్వాడ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని డిమాండ్ చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గ్రామ వార్డు సభ్యుడు గౌడిచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు పంచాయతీయే ముద్దు, మున్సిపాలిటీ వద్దని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి జరగదని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. మున్సిపాలిటీ ఏర్పడితే ఇంటిపన్నులు నాలుగు ఇంతలు పెరుగుతాయని, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు కూడా సరిగా రావని అన్నారు. జనవాడ బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ప్లకార్డులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి నాగేందర్, రాయదుర్గం సొసైటీ చైర్మన్ అరవింద్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాట్ని నరసింహ, ఉప సర్పంచ్ శ్రీలత రాములు, కో ఆప్షన్ సభ్యులు కో గోపాల్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి టికెట్ కసిరెడ్డికే ఇవ్వాలి!

-అధికార పార్టీ ముఖ్య నాయకుల రహస్య సమావేశంలో నినాదం
-టికెట్ తనకేనంటూ సమావేశంలో కసిరెడ్డి ధీమా?
-సమావేశానికి బాలాజీసింగ్, మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్, జడ్పీటీసీ ఉప్పల, ఆనంద్, సంజీవ, పలువురు ప్రజాప్రతినిధులు హాజరు!
-250మందితో ప్రత్యేక సమావేశం



ముఖ్య అనుచరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జూలై30, ప్రభాతవార్త:**
అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అనుచరులు ఆదివారం కందుకూర్ సమీపంలోని ఓతోటలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణపై ముఖ్య నాయకుల నుండి అభిప్రాయాలను స్వీకరించారు. ఇరువురుల మధ్య చాలా ఏళ్ళ నుండి వర్గపోరు నడుస్తున్న విషయం అందిరికి తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితోపాటు కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కీలక ముఖ్య నాయకులు హాజరైనారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఉద్యమ కీలక నాయకుడు ఠాకూర్ బాలాజీసింగ్, బీసీ సీనియర్ నేత, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, వెల్దండ మండల కీలక నేత సంజీవ, కల్వకుర్తి మండల కీలక సీనియర్ నేత ఆనంద్‌తోపాటు దాదాపు 250 మంది ముఖ్య అనుచరులు హాజరైనట్లు విశ్వసనీయ సమాచారం. వచ్చే సాధారణ ఎన్నికలలో కల్వకుర్తి అసెంబ్లీ నుండి కసిరెడ్డి నారాయణరెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని సర్వత్ర అభిప్రాయం వ్యక్తం చేసినట్లు వినికిడి. టికెట్ ఖరారులో భంగపాటు ఎదురైనా వెనుకడు వేసేది లేదని, తదుపరి కార్యాచరణ, భవిష్యత్తు అడుగులు ఏవిధంగా వేయాలనే దానిపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. ప్రస్తుత ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కు టికెట్ ఇస్తే, చివరికి స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలవాలనే డిమాండ్ అనుచరులు వ్యక్తమైనట్లు తెలిసింది. ఉప్పల ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తన సంపూర్ణ మద్దతు కసిరెడ్డికే ఉంటుందని, టికెట్ వచ్చినా, స్వతంత్ర అభ్యర్థిగా నైనా కసిరెడ్డికే తన మద్దతు అంటూ హామి ఇచ్చినట్లు సమాచారం. కాగా అధిష్టానం ఇప్పటికే తయారు చేసిన లిస్టులో కసిరెడ్డి పేరు ఉన్నట్లు అతి ముఖ్య నేతలు సమావేశంలో వెళ్ళడించినట్లు కసిరెడ్డి అనుచరుల కరతాళ ధ్వనుల మధ్య చెప్పినట్లు సమావేశంలో పాల్గొన్న ఒకనేత చెప్పారు. నియోజకవర్గంలోని అతి ముఖ్య నేతలైన బాలాజీసింగ్, చిత్తరంజన్‌దాస్‌తోపాటు పార్టీలోని అధికశాతం నేతలు తన అభ్యర్థిత్వాన్నే కోరకుంటున్నారని, అధిష్టానం చేపడుతున్న సర్వేలు, పార్టీ నేతల అభిప్రాయాలు తనకే అనుకూలంగా ఉన్నాయని, తప్పకుండా ఈసారి టికెట్ తనకే వస్తుందనే ధీమాను ఎమ్మెల్సీ కసిరెడ్డి సమావేశంలో వెళ్ళడించినట్లు వినికిడి. త్వరలోనే మరో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నేతలను, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి కసిరెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు కూడబెట్టే దిశగా ఆయన అనుచరులు ఆలోచనలు చేస్తున్నట్లు వినికిడి.

కాగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం ఇది రెండవసారి. కల్వకుర్తి అసెంబ్లీ స్థానం నుండి బీఆర్ ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న కసిరెడ్డి ప్రత్యేక సమా వేశాలు నిర్వహించడం హాట్ టాపిక్ మారింది.

## సీపీఎస్‌ను రద్దుచేసే వరకు ఉద్యమం ఆగదు

- తాండూరులో కొనసాగిన సంకల్ప రథయాత్ర



తాండూరులో చేపట్టిన బైక్ ర్యాలీ.

**తాండూరు, జూలై 30, ప్రభాతవార్త :**
సీపీఎస్‌ను రద్దు చేసు వరకు ఉద్యమం ఆగదని టీఎస్‌సీపీఎస్ ఈడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాల పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని చేపట్టిన సంకల్ప రథయాత్ర శనివారం సాయంత్రం తాండూరుకు చేరుకుంది. ఖాంజాపూర్ గేట్ వద్ద వందలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు రథయాత్రకు స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ఖాంజాపూర్ గేట్ నుండి ఇందరాచౌక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ ఈడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఉద్యోగుల పక్షపాతిగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 90 రోజుల పాటు సాధన సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికలు సమయం దగ్గర పడుతున్నందున పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 1న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, వేపాకులతో బోనాలను అలంకరించి డప్పుశబ్దాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామదేవతలు పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రజలు నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని దేవతలను దర్శించుకొని పూజలు చేయగా శాలువాలతో సన్మానించారు. మేడ్చల్ కాంగ్రెస్ జడ్పిఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్ నాయక్, వేముల సంజీవగౌడ్, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, బోనకుర్తి అర్జున్, వార్డుసభ్యులు చిలుగూరి భాస్కర్, వేముల హేమంత్‌గౌడ్, వేముల పద్మ మహేశ్వర్, వేముల శోభ, వేముల శ్వేత, కోఆప్షన్ సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, పైళ్ల లత, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, మండల కృష్ణగౌడ్, గుర్జకుంట నర్సింహ్మా, మెట్టు రమేశ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ పాల్గొన్నారు.



ఘణాపూర్‌లో బోనాల ఊరేగింపు, పాల్గొన్న కాంగ్రెస్ జడ్పీఫ్లోర్ లీడర్ హరివర్ధన్‌రెడ్డి

## మంత్రి మల్లారెడ్డిని సన్మానించిన నూతనకల్ గ్రామస్తులు

**మేడ్చల్, జులై 30. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో వివాదంలో ఉన్న మల్లన్న గుడి సమస్యను పరిష్కరించి, ఆలయాన్ని అభివృద్ధి చేసినందుకు గాను కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని ఆ గ్రామ నాయకులు, యాదవ సంఘం సభ్యులు ఘజమాలతో సత్కరించారు. బోయిన్‌పల్లిలో మంత్రి క్యాంప్ కార్యాలయానికి తరలివెళ్లిన వారు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యాదవులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డిని సన్మానించిన నూతన్‌కల్ గ్రామ ప్రజలు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



వార్డులోల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జూలై 30ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన అక్కడి సమస్యలపై వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఏ సమస్యలున్నా త్వరిగతిన పరిష్కరిస్తానని,సీసీ రోడ్లు,డ్రైనేజీ,మిషన్ భగీరథ నీటి వసతి,విద్యుత్ తదితర సమస్యలపై ప్రత్యేక దృషి సారించాలని సంభందిత అధికారులను ఆదేశించారు.అనంతరం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట,బూల్కాపూర్ తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన గుండ్లకుంట ఆవరణలో పరిసరాలను శుబ్రపరుచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,బాకారం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## జనవాడ అభివృద్ధికి నిరంతర కృషి

**-ఎట్టి పరిస్థితుల్లో మున్సిపాలిటీలో కలపొద్దు**

**శంకర్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త:**
జన్వాడ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ లలిత నరసింహ అన్నారు. ఆదివారం రోజున జన్వాడ గ్రామంలోని పదవ వార్డులో రూ.15 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సర్పంచ్‌గా సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ఉన్న పంచాయతీ నిధుల నుంచి, దాతల సహకారంతో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని అన్నారు. రాబోయే కాలంలో కూడా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. జన్వాడ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపే విషయంలో తాము ఎప్పుడూ వ్యతిరేకిస్తామని అన్నారు. గ్రామ ప్రజల ఆమోదం లేనిదే ఏ కార్యక్రమం కూడా నిర్వహించమని అన్నారు. కొందరు తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తాము గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపే విషయంలో తాము ఎప్పుడు వ్యతిరేకిస్తామని అన్నారు. గ్రామ ప్రజల ఆమోదం లేనిదే ఏ కార్యక్రమం నిర్వహించమని అన్నారు. కొందరు తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తాము గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపకుండా, గ్రామ పంచాయతీ ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అరవింద్‌రెడ్డి, శ్రీలత రాములు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధితో వైద్యానికి ఆర్థికసాయం



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి ఆర్థికసాయం అందుతుందని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఆదివారం ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు. మక్తా గ్రామానికి చెందిన చింతపంటి సహదేవ్ 6 నెలల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికంగా కావడంతో సీఎం ఆర్‌ఎఫ్ పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. మంత్రి మల్లారెడ్డి ద్వారా సీఎం ఆర్‌ఎఫ్ నుంచి రూ.32,500లు మంజూరు కాగా సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ చేతుల మీదుగా చెక్కు ను అందజేశారు. ఈకార్యక్రమంలో చౌదరిగూడ గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, బైరు విఘ్నేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలతోనే ప్రజలకు ప్రయోజనం



చౌదరిగూడలో ఇంటింటికి కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఎంతోమేలు చేసే సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బ ండ్లగూ డెం క్రాంతిగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఆదివారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ గణేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు శుశాంత్‌గౌడ్‌ల సూచనలతో ఇంటింటికి ప్రచారం చేశారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అందజేసి పథకాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, నాయకులు మణికంఠ, సాయి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



పోస్టుకార్డుతో నిరసన తెలుపున్న జర్నలిస్టులు

**మాడ్గుల, జూలై30, ప్రభాతవార్త:-**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మాడ్గుల టియుడబ్ల్యుజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు పోస్ట్ కార్డులతో నిరసన తెలిపి ,కార్డులను పోస్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సభ్యులు సిర్సవాడ చంద్రశేకర్ ప్రజాపతి, గౌని నర్సిహాగౌడ్‌లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు ఎంతో కీలక పాత్ర పోషించారని, ఇదే విషయాన్ని సిఎం కెసిఆర్ పలు సందర్భంగా ఒప్పుకున్నారని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఆనారోగ్యాలకు గురువుతున్న జర్నలిస్టులకు హెల్త్‌కార్డు ద్వారా వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ, చందా జంగయ్య, చాట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

**షాబాద్, జూలై 30, ప్రభాతవార్త :**
ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని బోనగిరిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం....బోనగిరిపల్లి గ్రామానికి చెందిన లింగాల బాలయ్య పాడి గేదె మేత మేస్తూ పొలం పక్కనే ఉన్న పెన్సింగ్ వైరుకు తగలడంతో ప్రమాదవశాత్తు మృతి చెందింది. పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు పెన్సింగ్ వైరుకు తగలడంతో ప్రమాదవశాత్తు మృతి చెందింది. పాడి గేదె విలువ సుమారు రూ.75వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు లింగాల బాలయ్య కోరుతున్నాడు. విద్యుత్ సమస్యలపై పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పాడిగేదెను చూపిస్తున్న రైతు

# కల్వకుర్తి కాంగ్రెస్ బీసీలకే కేటాయింపా ?

## -బీసీ నేత అయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌కు మొగ్గుచూపు -బీఆర్ఎస్‌ను ఎదుర్కొవడానికే బీసీ నేతకు ప్రాధాన్యత

**మాడ్గుల, జూలై 30 ప్రభాతవార్త:**
రానున్న ఎన్నికల్లో ప్రత్యర్థులను ఎదుర్కొని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీలో నూతన కదనోత్సాహం కనిపిస్తోంది. గత రెండు పర్యాయాలుగా తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయి అవస్థలు పడుతున్న తీరు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ నమ్మిన ప్రజలను నట్టేట ముంచుతూ స్వలాభాల కోసం ఆరాట పాడుతూ ప్రజల సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు ధీటుగా పావులు కదుపుతూ కార్యకర్తల్లో కదనోత్సాహాన్ని నింపుతూ అధికారమే లక్ష్యంగా పెట్టుకొని నూతన ఒరవడితో ముందుకు సాగుతున్నారు. పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పూర్వపు నియోజకవర్గం కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ముమ్మరమైన కసరత్తును కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలో మంత్రిగా కొనసాగుతూ ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి కేంద్ర శాఖకు సలహాలు, సూచనలు అందించిన సూదిని జైపాల్‌రెడ్డి ఆశయం కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ప్రాధాన్యతను కల్పించి కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలనే అకాంక్షను నేరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు అనాడు. ఆయన అడుగు జాడల్లోనే సూదిని జైపాల్‌రెడ్డి అల్లుడు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి కల్వకుర్తిలో బీసీలకు ప్రాధాన్యత కల్పించి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బీసీకే కేటాయించాలనే సమాలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రతి



వంశీచంద్‌రెడ్డితో జోడో యాత్రలో అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ఫైల్

సమావేశంలో రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ స్థానాల్లో 2 స్థానాలు బీసీలకే కేటాయించనున్నట్లు ప్రకటనలు ముమ్మరంగా చేస్తున్నారు. ఇందులో భాగంగానే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 2 ఎస్సీ రిజర్వుడు, 5 జనరల్ ఉండగా, గద్వాల్ అసెంబ్లీ స్థానంలో బీసీగా సరిత ముదిరాజ్‌కు కేటాయించగా, కల్వకుర్తి నియోజకవర్గంలో కూడా బీసీకే కేటాయించాలని రేవంత్‌రెడ్డి పావులు కదుపుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలు బీసీ నినాదంతో ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు బీసీ అభ్యర్థికి కేటాయించి తన లక్ష్యాన్ని పూర్తి చేసుకునేందుకు కొత్త ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కల్వకుర్తిలో అత్యధికంగా బీసీ సామాజిక వర్గంలో చురుకైన వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే ఆలోచనలు ఉన్నాయి. కల్వకుర్తి నియోజకవర్గం మైసిగండి గ్రామానికి చెందిన అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ గతంలో 8 సంవత్సరాలుగా గౌడ కుల సంఘానికి ప్రాతినిథ్యం వహిస్తూ 2 సార్లు ఎంపీటీసీగా ఎన్నిక కావడంతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 8 సంవత్సరాలుగా కొనసాగారు. సింగిల్‌విండో చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టి నేడు పీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటున్నారు. రాష్ట్ర నాయకత్వంలో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్ర నాయకులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ తనదైన శైలిలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించి వంశీ గెలుపుకు దోహద పడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలనే అకాంక్షతో ముందుకు సాగుతున్న పీసీసీ రేవంత్‌రెడ్డి ప్రణాళికను రూపొందించడంలో బీసీ నినాదం ఎంచుకున్న బీఆర్ఎస్, బీజేపీలను తరిమికొట్టేందుకు ఎగురవేయాలని బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా ప్రకటించాలి. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థిని ప్రకటిస్తే అత్యధిక జనాభా కలిన గౌడ సంఘానికి ప్రాతినిధ్యం వహించేలా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగడంతో బీసీ అభ్యర్థిని ప్రకటిస్తే గౌడ సంఘంతో పాటు ప్రతి బీసీ సంఘాలతో చేదోడు వాదోడుగా ఉంటున్న అయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ఇటీవల నిర్వహించిన సర్వేల్లో కూడా అయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌కు అనుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర అధిష్టానం సర్వేల ప్రకారంగా అభ్యర్థులను కేటాయిస్తే మొదటి వరుసలో అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ పేరును ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ప్రకటించిన విధంగానే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 2 స్థానాలు బీసీలకు కేటాయిస్తే కల్వకుర్తిలో అయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌కే ఎమ్మెల్యే అభ్యర్థి స్థానం దక్కుతుందని పలువురు మేధావులు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ రెడ్డి, వెలుమ వర్గాలకు చెందిన అభ్యర్థులను సీటు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో కల్వకుర్తికి మొండి చేయి తప్పదంటున్నారు.

## తుకారం తండాకు రోడ్డు నిర్మించాలి

**రోడ్డెక్కిన గిరిజన నాయకులు**

**కంగ్టి, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని ఎన్కెమూరి పంచాయితీ పరిధిలోని తుకారం తండాకు రోడ్డు నిర్మించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఆదివారం తండా వాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాథ్ రాథోడ్, జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్‌లు మాట్లాడుతూ తండాకు రాకపోకలకు రోడ్డు సౌకర్యం లేక అనేక పాట్లు పడుతున్నామని, పాలకులు మారినా రోడ్డు సౌకరనయం కలినపంచకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. తండా వాసులు తండాకు రాకపోకలు సాగించాలంటే మంచంపై లేదా ట్రాక్టర్ సహాయాన్ని తీసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. తండాకు అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేదని, ప్రమాదానికి గురైన వ్యక్తుల పరిస్థితి భయాందోళన కరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తండాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హామి చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వెంటనే తండాకు రోడ్డు సౌకర్యం కల్పించకుంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి తగు రీతిలో గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**న్యాల్‌కల్, జులై 30, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామ శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డుపై చోటు చేసుకుంది. ఎస్ఐ రామనాయుడు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని యువకుడు (అందాజ 35 ఏండ్లు) రోడ్డుపై అటు ఇటు తిరిగాడుతూ పిచ్చి పిచ్చిగా ఉన్నాడన్నారు. శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనగా విఆర్ఏ మచ్కూరి బాబు క్షతగాత్రుడిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరానిలోకాలకు చేరిపోయాడన్నారు. విఆర్ఏ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నేటి రైతు సదస్సు వాయిదా

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తారీఖున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో నిర్వహించాల్సిన రైతు సదస్సును వాయిదా వేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలతో ప్రజలు అల్లకల్లోల పడుతుండటంతో వరద ప్రాంతాలను సందర్శించేందుకు కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య నాయకులు వెళుతుండటంతో రైతు సదస్సును వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. రైతు సదస్సును ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామన్నారు. రైతు సదస్సు వాయిదా పడిన విషయాన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలకు తెలపాలని నాయకులకు సూచించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని పస్తాపూర్ బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదానికి గురైన నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని గోపన్‌పల్లి గ్రామానికి చెందిన చిట్టే వెంకట్ చికిత్స అందుకుంటూ తిరిగిరాని లోకాలకు చేరిపోయినట్లు పోలీసులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం పస్తాపూర్ బైపాస్ రోడ్డులో డిసిఎం ఆటోను ఢీకొన్న సంఘటనలో చిట్టే వెంకట్ తీవ్రంగా గాయపడిన విషయం పాఠకులకు విధితమే. గోపన్‌పల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిట్టే వెంకటన అంత్యక్రియలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్ఎస్ నాయకులు హాజరై కన్నీటి వీడ్కోలు పలికి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జూలై 30, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండ లంఖాజాపూర్, టీ మాందాపూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇండ్లు కూలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుప తిరెడ్డి ఆర్థిక సహాయం పంపగా పార్టీ మండలాధ్యక్షుడు పోత రాజు రమణ ఆదివారం అందించారు. నాయకులు యాదగిరి, బాలయ్య, శ్యాములు, పెద్దిరాజు, మన్నే హాశం, కుంట సత్తయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో అన్నదాన కార్యక్రమం

**రామాయంపేట, జూలై 30, ప్రభాతవార్త:** ఆదివారం నాడు రామాయంపేట పట్టణంలోని స్వామి వివేకానంద ఆవాస విద్యాలయం నందు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 67వ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట ఆధ్వర్యంలో దేమే యాదగిరి ప్రెసిడెంట్ సమక్షంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు దేవి యాదగిరి మాట్లాడుతూ బాబురావు గత 30 సంవత్సరాలుగా లయనిజంలో అనేకమైన కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాలకు విశేష సేవలను అందిస్తూ సహాయం చేస్తే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐరేణి రవిందర్‌గౌడ్ జోన్ చైర్మన్, క్లబ్ జిల్లా అధ్య క్షులు రాజశేఖర్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి వంగరి కైలాసంలు పాల్గొన్నారు. ఆవాస కేంద్రం నిర్వాహకులు శ్రీనివాస్ 81 మంది విద్యార్థులు భోజనాన్ని స్వీకరించారు.

## ఎస్ఐని సన్మానించిన ప్రజాప్రతినిధులు

**న్యాల్‌కల్, జులై 30, ప్రభాతవార్త:** హద్నూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రామ నాయుడును ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలుగుసుకుని శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి, మెట ల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజు, కల్బేమల్ సర్పంచ్ మహిపాల్, మామిడ్గి సర్పంచ్ చంద్రప్ప, బసంత్‌పూర్ సర్పంచ్ భర్త, బిఆర్ఎస్ నాయకులు దేవదాస్‌లు ఠాణాకు చేరుకుని ఎస్ఐని సన్మానించారు. మండలంలో శాం తి భద్రతలకు తమ వంతు సహకారం అందచేస్తామని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎస్ఐకి హామి చేశారు.

## పీర్ల పండగలో పాల్గొన్న ఢిల్లీ వసంత్

**ఝరాసంగం, జులై 30, ప్రభాతవార్త:** త్యాగానికి ప్రతీక మోహరం ఉత్సవాలని జికాట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్గొయ గ్రామంలో ఇంతేశేవాలి దర్గాలో ప్రతిష్టించిన పీర్లను (లాల్‌సాబ్, హిమము కసీం, జుల్పకరి, సిద్ది సాహెబ్ పీర్లను) ఢిల్లీ వసంత్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్‌ను బానేకర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, సొసైటీ చైర్మన్ గౌసొద్దిన్, టికాల్ బృంధం సభ్యులు జనార్ధన్, బిల్లీపురం మాధవరెడ్డి, మహిపాల్, మూర్తి స్వామి, రహీముద్దీన్, రమేష్, గ్రామస్థులు వీరనన, విఠల్, సంతోష్‌కుమార్, చిరంజీవి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ భవన్‌లో ఘన సన్మానం

గ్రామంలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కరన యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ వసంత్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో యువకులు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి, సభ్యులు క్రిష్ణ, మారుతి, బాలరాజ్, నవీన్, లక్ష్మణ్, విఠల్, శంకర్, రామయ్య, విజయ్ కుమార్, గోపాల్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జులై 30 ప్రభాతవార్త:** క్రైస్తవుల చర్చి నిర్మాణం కొరకు రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని అబ్బెందలో చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ చర్చి నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అబ్బెంద గ్రామ క్రైస్తవ సంఘ నాయకులు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి ఆహ్వానించి చర్చి నిర్మాణానికి రూ.10 లక్షలుమంజూరు చేయడంతో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి ఘనంగా పూలమాల శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, సంఘ సభ్యులు రాజు ఉన్నారు.

## మహంకాళి మందిరానికి పూర్వ వైభవం

నారాయణఖేడ్ పట్టణంలోని మహంకాళి నగర్‌లో బీసీ కమ్యునిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి 10 లక్షలు మంజరు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి స్థానిక పెద్దలు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ రుబినాబేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మార్కెట్ కమిటీ తనయులు అభిషేక్ శెట్కార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, పట్టణపార్టీ అధ్యక్షులు నగేష్, నాయకులుకొమ్ము శేఖర్, స్థానిక పెద్దలు సుదర్శన్‌గౌడ్, రాంచందర్‌గౌడ్, రవిగౌడ్, లక్ష్మాగౌడ్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన హేయమైన చర్య

**బిఎస్‌ఎస్పీ అధ్యక్షులు అశోక్**

**నారాయణఖేడ్, జులై 30 ప్రభాతవార్త:** మణిపూర్‌లో గిరిజనులపై జరిగిన ఘటన హేయమైన చర్య అని నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు అశోక్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని అంత్వార్ గ్రామంలో మెథడిసున చర్చి సంఘస్తులు శాంతియాత భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. గిరిజన మహిళలపై జరిగిన దుర్ఘటన హేయమైన చర్య అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సంఘటనను పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషావా, గంగా మోహన్, సిమోను, నర్సింలు, పుట్టి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటా : మైనంపల్లి రోహిత్

**చిన్నశంకరంపేట, జూలై 30, ప్రభాతవార్త:** దేశానికి రైతులే వెన్నె ముఖ అని, అలాంటి రైతులకు ఎలాంటి కష్టం వస్తే మైనంపల్లి స్వ చ్ఛంధ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. ఆదివా రం మండల పరిధి చందంపేటలో ఇటీవల చేపల వేటకు వెళ్లి ప్రమా దవశాత్తు నీట మునిగి స్వామి మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల కు ఆయన పరామర్శించారు. మృతుని ఇద్దరు కుమార్తెల పేరిట రూ.15వేల రుపాయల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు చేసి వారికి అందించాలని ఎమ్ఎస్ఎస్‌వో సభ్యులకు సూచించారు. అలా గే రుద్రారం గ్రామ సర్పంచి మంచాల లక్ష్మణ్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామంలోని అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమం లో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, జిల్లా ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు బోయిని అరుణ, నాయకులు కోడూరి రమేష్ గౌడ్, జీవన్, మేడి గణేష్, సురేష్ గౌడ్ తదితరులున్నారు.

## దోసపల్లిలో గ్రామ దేవతల పునశ్చరణ

**-పాల్గొన్న మాజీ ఎంపి సురేష్‌శెట్కార్**

**మనూర్, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని దోసపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామ దేవతల పునశ్చరణ పూజా కార్యక్రమాల్లో జహీరాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌శెట్కార్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమా లకు హాజరైన సురేష్‌కుమార్ శెట్కార్, రాకేష్ శెట్కార్‌లను పూర్ణకుంభం తో ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, దుదగొండ సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ బోరంచ నారాయణ, యువ నేతలు దత్తు నర్సింలు, ఈరనన, గాలప్ప, మారుతి, సత్యనారాయణ, ఉమాకాంత్, శరణప్ప, కుసప్ప తదితరులు పాల్గొన్నారు.

## మడుగులో పడి యువకుడి మృతి

**పాపన్నపేట, జులై 30, ప్రభాతవార్త:** బహిర్భూమికి వెళ్లి మడుగులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం రాత్రికి వెలుగు చూసింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... పాపన్నపేటకు చెందిన చాకలి రవి (30) మధ్యాహ్నం ఎయిల్ టెట్ టవర్ వైపు బహిర్భూమికి వెళ్లగా రోడ్డుపై నుంచి 4 ఫీట్ల లోతులో గల మడుగులో పడి పోవడంతో ముఖం బురదలో కూరుకుపోవడంతో ఊపిరి ఆడక మృతి చెందాడన్నారు. మడుగుపడ్డ రవిని ఎవరూ గమనించకపోవడంతో ఆదివారం అటుగా బహిర్భూహికి వెళ్లిన వ్యక్తులు మడుగులో వ్యక్తి పడి మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.

## సాహెబ్‌కు ఇంటి స్థలం పత్రాలు అందచేత

**మనూర్, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని తోర్నాల్ గ్రామానికి చెందిన సాహెబ్‌కు ఇల్లు నిర్మించుకునేందుకు గ్రామానికి చెందిన ముస్తాక్ ఆహ్మద్ స్థలాన్ని కొనుగోలు చేసి సాహెబ్‌కు ఆదివారం ఇంటి స్థలం పత్రాలను గ్రామస్థులు సమక్షంలో అందచేశారు. గ్రామానికి చెందిన అల్లె వీరమణికి చెందిన స్థలాన్ని గ్రామానికి చెందిన మనసూర్ మియా కుమారుడు ముస్తాక్ ఆహ్మద్ కొనుగోలు చేసి సాహెబ్‌కు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మోసిన్, గ్రామ పెద్దలు పి సంగారెడ్డి, బాబు పాటిల్, గుండురెడ్డి, బందెల్లి సాబ్, హుస్సేన్‌సాబ్, ఇస్మాల్, సాదక్ మియా, ఖాన్, లాలప్ప, రాహుల్, నర్సింలు శ్రీపాల్, మజీద్, అఫీజన, రాంరెడ్డి, ఇట్టె సంజీవ్‌రెడ్డి, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్‌లో బస్తీ దర్శన్

**-సమస్యలను అడిగితెలుసుకున్న కార్పోరేటర్**

**రామచంద్రాపురం, జులై 30, ప్రభాతవార్త:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో ఆదివారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పోరేటర్ పుష్పనగేశ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో పర్యటిస్తూ సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేశ్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు, త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. కాలనీలో 53 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. కాలనీలో డ్రైనేజి, సిసి రడ్లు నిర్మించాలని కాలనీ వాసులు కోరినట్లు, అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కొరకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. వచ్చే నెల రోజుల్లో కాలనీలో సిసి రోడ్ల సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, జిలానీ, గోల శ్రీనివాస్, శ్రీపతి, ఎస్ఎం రవి, కృష్ణ, మహాదేవ్, రావు రామేష్ రాజు, సోమయ్య, ఉమాశంకర్‌రెడ్డి వెంకట్ రావు, సలామ్, సిఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దనదుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, జులై 30, ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చుతూ భక్తుల కొంగుబంగరంగా విరాజిల్లుతున్న ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడం, వర్షాలు తగ్గుముఖం పట్టడంలో ఆయా ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపడం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ సార శ్రీనివాస్ ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్సై విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ

**చిన్నశంకరంపేట, జూలై 30, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల నూతన ఎస్ఐగా నారాయణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా మద్దూరు నుండి బదలిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన సుభాష్‌గౌడ్ సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు గ్రామానికి బదిలిపై వెళ్లారు. ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిరంతర అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తాని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## 126వ రోజులకు చేరిన రిలే నిరాహర దీక్షలు

**రామాయంపేట, జూలై 30, ప్రభాతవార్త:** రామాయంపేట రెవెన్యూ డివిజన్ చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 126వ రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట యువత, ప్రజలు ప్రక్కన ఉన్న బస్వాపూర్ గ్రామం అభివృద్ధి అవుతుందని, రామాయంపేట పట్టణం ఎందుకు అభివృద్ధి చెందడం లేదని అనుకుంటున్నారన్నారు. అందుకు కారణం స్థానిక నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యే వైఫల్యమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానిక నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యేకు కూడ ఓటుతో బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో స్థానిక యువత మరియు వ్యాపారస్తులు అనుకుంటున్నారన్నారు.

## వర్షాలకు ఇళ్లుకూలీపోయిన బాధితులకు ప్రభుత్వం అండ

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి



దామరిగిద్దలో ఇటీవల కురిసిన వర్షాలకు కూలీపోయిన ఇండ్లను పరిశీలించి బాదితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా

**చేవెళ్ల, జూలై 30, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారి వర్షాలకు ఇళ్లకూలిపోయిన భాదితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ల ఏమ్మెల్యే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో ఇటివల కురిసిన వర్షాల కారణంగా వినోదకు చేందిన ఇల్లు కూలిపోయిన దృశ్యం పరిశీలించారు. ఇందకు స్పందించిన చేవెళ్ల ఏమ్మెల్యే యాదయ్య 25 వేయిలు,చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి 25 వేయిల రూపాయలను వినోదకు అర్ధిక సహయంను అందజేశారు. ఈ సందర్బంగాచేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఇండ్లు కూలీపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా ఆర్దిక సహాయం అందిస్తామన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రతి ఒక్కరిని అదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలతో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా, మండల పార్టీ అద్యక్షుడు ప్రబాకర్ పాల్గోన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే



తాటిగడ్డ తండాలో గిరిజన వికలాంగునికి ఉచిత బస్‌పాసు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ జూలై30,ప్రభాతవార్త:**

ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడి ఆపరేషన్ చేయించుకున్న నందిగామ గ్రామానికి చెందిన వంకాయల మాధవరెడ్డికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అందజేశారు.తాటిగడ్డ తండాకు చెందిన రాత్లవాత్ సోమ్లా నాయక్ అనే అంగవికలాంగునికి ఉచిత బస్‌పాస్‌ను అందజేశారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరా రు. సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందుకున్న బాధితుడు మాధవరెడ్డి, వికలాంగుడు సోమ్లా నాయక్‌లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెట్టావత్ రాజుతో పాటు ఎస్టీసేల్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.రవిందర్,జెట్టావత్ సోమ్లానాయక్, రాత్లవత్ బిచ్చా జెట్టావత్ ఈశ్వర్,రాందాసు,మెఘావత్ రవి,జెట్టావత్ వెంకటేష్,జెట్టావత్‌ఈట,కారోబార్ శ్రీనివాస్ నాయక్,ఉన్నారు.

## మండల గౌడ సంక్షేమ సంఘం ఎన్నిక



**తలకొండపల్లి జూలై30,ప్రభాతవార్త :**

గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి తాలూకా సమావేశానికి ఆమనగల్ పట్టణంలోని భవాని గార్డెన్‌లో జరిగింది. ఈసందర్భంగా తలకొండపల్లి మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బత్తుల బాల కుమార్ గౌడ్,మండల గౌరవ అధ్యక్షుడుగంగా నరసింహ గౌడ్,ముఖ్యసలహాదారులు కానం పాండుగౌడ్,రావిచెడు అంజయ్య గౌడ్,తిరుమణి కాశన్న గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముకురాల అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి తిరుమణి గణేష్ గౌడ్,ప్రచార కార్యదర్శి తిరుమణి విష్ణుగౌడ్,కోశాధికారి తిరుమణి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు రావిచెడ్ స్వామి గౌడ్,ఆయిల్ శ్రీశైలం గౌడ్,జినుకుంట్ల ప్రదీప్ కుమార్ గౌడ్,ఆయిల్ మల్లేష్ గౌడ్,గోవర్ధన్ గౌడ్,మల్గాని మల్లేష్ గౌడ్,శేఖర్ గౌడ్,పురుషోత్తం గౌడ్,కార్యదర్శులు వెంకట్ గౌడ్,సత్యం గౌడ్,కొండల్ గౌడ్,వెంకటయ్య గౌడ్,సత్యనారాయణ గౌడ్,మదర్ గౌడ్,నరసింహ గౌడ్,సురేష్ గౌడ్,ఉప కార్యదర్శి మల్లేష్ గౌడ్,లక్ష్మీకాంత్ రమేష్ గౌడ్,కేశవులు గౌడ్‌లను తాలుకా మండల గౌడ పెద్దల సమీక్షంలో తలకొండపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు.అదే విధంగా గౌడ సంఘం సంఘం తాలుకా మహిళా అధ్యక్షురాలిగా తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,తాలూకా గౌడ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ,కార్యదర్శులు ఆయిల్ లక్ష్మీ నారాయణ గౌడ్,తిరుమణి శ్రీశైలం గౌడ్,తిరుమణి శేఖర్ గౌడ్,ముక్తాల జంగయ్య గౌడ్,తిరుమణి యాదయ్య గౌడ్,తిరుమణి గోవర్ధన్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.తాలూకా యువజన సంఘం ఉపాధ్యక్షుడు కార్యదర్శులు,ముక్తాల రాఘవేందర్ గౌడ్,తిరుమణి రవి గౌడ్,ఇంద్రకంటి నరేష్ గౌడ్,గుండ్రాతి నరేష్ గౌడ్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

-ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి



బోనాల పండగ వేడుకల్లో పాల్గొన్న వరప్రసాద్‌రెడ్డి

**కడ్తాల్,జులై 30 ప్రభాతవార్త :**

కడ్తాల్ మండల పరిధిలోని గోవిందాయపల్లి తండాలో ఆదివారం జరుపుకుంటున్న శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి గుడిలో బోనాల పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటి సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో కలిసి మెలిసి ప్రశాంతంగా పండగ జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూప్‌సింగ్, సికిందర్, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి,రాము వార్డు మెంబర్లు భాస్కర్, మోహన్, నాయకులు శత్రు, రమేష్,సేవ్, నిరంజన్, శ్రీరామ్, మల్లేష్ పాల్గొన్నారు.

## మాణెమ్మ మృతికి నివాళులు

**కోట్‌పల్లి, జూలై 30, ప్రభాతవార్త :**

కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామ సర్పంచ్ సూర్యకళ మాణిక్యం,అత్త, మాణేమ్మ గత కోంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు మృతి చెందింది. దీంతో కోట్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ బీరోల్ గ్రామానికి వేళ్ళి మాణేమ్మ మృతి దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తేలియజేశారు. అయన వెంట నాయకులు సాయన్న నర్సింలు, నాగిరెడ్డి,ఉన్నారు.

# చేవెళ్ళ గ్రామ రోడ్డుకు రూ.1 కోటి 40 లక్షలు మంజూరు

-రానున్న రోజుల్లో చేవెళ్ల రూపురేఖలు మారుతాయి

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, జూలై 30, ప్రభాతవార్త.**

చేవెళ్ల మండల కేంద్రమంలోని బాబు జగ్జీవన్‌రావు విగ్రహం నుండి చేవెళ్ల రచ్చ బండ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 40 లక్షలు రూపాయలు మంజూరు చేశామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్లను సిఎం కెసిఆర్ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచారన్నారు. రానున్న రోజుల్లో చేవెళ్ల రూపు రేఖలు మారుతాయన్నారు. చేవెళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. చేవెళ్ళ గ్రామానికి వెళ్లె రోడ్డును మంజూరు చేయాలని చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ పలుమార్లు విన్నవించారని, రోడ్డు గుంతలుగా ఉందని, గ్రామస్తులకు ఎంతో ఇబ్బందిపడుతున్నారని, ప్రజల ఇబ్బందులను తోలగించేందుకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. చేవెళ్ళ నియోజకవర్గంకు గుదిబండాగా మారిన 111 జీఓను సిఎం కెసిఆర్ రద్దు చేశారన్నారు. 111 జీఓ రద్దు కావడంతో నిర్మాణాలు ఊపకందుకున్నాయన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంకు వెల్లే రహదారి కూడ గుంతలుగా మారిందని, త్వరలో అ రోడ్డు పనులు కూడ మొదలు పెడుతామన్నారు. చేవెళ్ల గ్రామంకు వెల్లే రోడ్డు పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, దండు సత్యనారాయణ, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, అబ్దుల్ ఘనీ తదితరులు పాల్గోన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

# బంజరాల అభ్యున్నతికి కృషి చేస్తా

-జిల్లా బంజరాల సేవా సంఘం అధ్యక్షుడు రెడ్యానాయక్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 30, ప్రభాతవార్త:**

బంజారాల అభివృద్ధి కోసం చేస్తానని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం అధ్యక్షుడు నానావత్ రెడ్యానాయక్ అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా బంజారాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, జీసీసీ చైర్మన్ రామవత్ వాల్య నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లాలో బంజరా సేవా సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బంజరా సేవా సంఘం అధ్యక్షుడిగా పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా ఇంచార్జీ దేవదాసు రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శిగా దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ కుర్ర శంకర్ నాయక్, కోశాధికారిగా డిఎస్ నాయక్, ఉపాధ్యక్షులుగా బీమా నాయక్, వాల్యానాయక్ మాన్‌సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి. సుర్యనారాయణ కాశీరాం లక్ష్మణ్ నాయక్ తదితరులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ మాట్లాడుతూ బంజరాల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన బంజరాల అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నేడు బంజరాలు ఎందరో విద్యావంతులుగాను, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారి సహకారంతో బంజరాల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి సహచర బంజరా నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబాశ్ నాయక్, బాలాజీ నాయక్, విష్ణునాయక్, రాంసింగ్ నాయక్, దేవిసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అన్నోజిగూడలో జరిగిన జిల్లా బంజరాల సేవా సంఘం సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన నానావత్ రెడ్యా నాయక్‌ను శాలువా కప్పి సత్కరిస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ నాయక్.

# సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్



మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

**కడ్తాల్,జులై 30 ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు ప్రశంసనీయమని ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. సేవా కార్యక్రమంలో భాగంగా వివేకానంద విద్యా వికాస అనాధాశ్రమానికి బ్రేక్‌ఫాస్ట్ టిఫిన్ ఏర్పాటు చేశారు. కడ్తాల్ ప్రగతి స్కూల్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు లియోక్లబ్ కడ్తాల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, నేటి మొక్కలు రేపటి ఫలాలు అని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడినప్పుడే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని వర్షాలు సకాలంలో కురుస్తాయని ఆయన పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో పిడిజి మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్‌రెడ్డి సమకూర్చిన అన్నదాన శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కల్వకుర్తి జైపాల్ యాదవ్, ఆమన్‌గల్ మాజీ జడ్పీటిసి కండే హరిప్రసాద్, మాజీ ఎంపిపి వీరయ్యలు లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవలను కొనియాడారు. పేద ప్రజలకు సేవలు అందిస్తున్న క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, పిఆర్‌ఓ పాషాలను నాయకులు సన్మానించారు. కడ్తాల్‌ప్రగతి స్కూల్ ఆవరణలో 200ల మొక్కలు నాటినట్లు లయన్స్ క్లబ్ పిఆర్‌ఓ పాషా తెలిపారు. 450 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు పిఆర్‌ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ లక్ష్మినరసింహారెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్, లయన్స్ క్లబ్ సభ్యులు పిప్పల్ల వెంకటేష్, చేగూరి వెంకటేష్, రాజేందర్, లక్ష్మయ్య, బిచ్చనాయక్, దోనాదుల మహేష్, క్లబ్ పిఆర్‌ఓ పాషా, బాచిరెడ్డి, అశోక్‌రెడ్డి, లియోక్లబ్ అధ్యక్షులు తరుణ్, కార్యదర్శి జగదీష్‌గౌ డ్,భానుకిరణ్, తిరుపతి, జగదీష్‌గౌడ్, ధర్మేందర్, బావండ్ల వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు లచ్చిరాంనాయక్, జోగువీరయ్య, మోహన్‌రెడ్డి కడ్తాల ప్రజలు పాల్గొన్నారు.

# కన్న తల్లిలాంటిది కాంగ్రెస్ పార్టీ : వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 30,(ప్రభాతవార్త):**

మంచి చెడును బరిస్తు కన్నతల్లిలా అందరిని ఆదరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల, పేదల పక్షన నిలబడే పార్టీ అని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ అని ఆయన తెలిపారు. అలాగె లక్ష రూపాయల రుణమాఫి, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించింది కాంగ్రెస్ అని అన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్, బిజెపి పార్టీలు పెంచిన అధిక ధరల వల్లన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ500లకే గ్యాస్ ఇస్తామని, పించన్లు రూ.4వేలు, నిరుద్యోగ బృతి, తొమ్మిదికరాల రేషన్ సరుకులను అందజేయనున్నట్టు ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, అంజనేయులు, దస్తగిరి, మల్లెష్, శేఖర్, యాదయ్య, బుచ్చయ్య, నర్సింహులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

## ప్రపంచంలోనే ధృడమైనది భారత రాజ్యాంగం

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**

సమాజంలో అందరూ సమానమేనని అంబేద్కర్ ఓటుహక్కు, రిజర్వేషన్లు కల్పించారని పోచారం మున్సిపల్ కమీషనర్ పశ్య వేమనరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 120వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పోచారం మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, అస్పృశ్యతను రూపుమాపేందుకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సోమవారం స్వాతంత్ర సమరయోధుడు షహీద్‌ఉద్దమ్‌సింగ్ 83వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కమీషనర్ వేమనరెడ్డిని శాలువాతో సన్మానించి భారత రాజ్యంగ పీఠిక పుస్తకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు నర్సింగ్‌రావు, బాలయ్య, రాజేశ్‌కుమార్, గణేశ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, మల్లేశ్, అంజయ్య, నవీన్‌కుమార్, రూపేష్‌కుమార్, కృష్ణంరాజు, మహేశ్, ఉపేందర్, విష్ణు, సచిన్, సాయిచరణ్, వివేక్, ఉదయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన పోచారం మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డి, పీబీఐ కన్వీనర్ అరుణ్‌కుమార్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



ప్రయాణ ప్రాంగణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ప్రయాణ ప్రాంగణాలలో, దేవాలయాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు బిడి టీం అధికారులు వికారాబాద్ పట్టణంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, చర్చ్, అనంతగిరి దేవాలయం తదితర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఏమైనా అనుమానాస్పద వస్తువులు గాని, గుర్తు తెలియని బ్యాగులు, ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసు అధికారులకు గాని, డయల్ 100కు గాని సమాచారం అందించాలని సూచించారు. ప్రజల రక్షణ పోలీసుల కర్తవ్యమని అన్నారు.

## మోకిలాను మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో విలీనం చెయ్యొద్దు

**శంకర్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త:** మోకిలా పంచాయతీని మున్సి పాలిటీలో గానీ, కార్పొరేషన్‌లో గానీ విలీనం చేయవద్దని శంకర్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ రాజు నాయక్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తమ ప్రాంతం, మున్సిపాలిటీలో విలీనం చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తాము ఎప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తామో అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందడానికి సాధ్య మవుతుందని అన్నారు. కొందరు తాము మున్సిపాలిటీకి అనుకూలంగా ఉన్నామని, బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మోకిలా ప్రాంతాన్ని తాము మున్సిపాలిటీలో కలవకుండా తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

## ఆత్మగౌరవ సదస్సుకు తరలిన నేతలు



చెవెళ్లలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల

**మొయినాబాద్, జూలై 30 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యకారులకు తగిన గుర్తింపు ఇచ్చి వారి డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా ఉద్యమ నాయకుడు కుమ్మరి రమేష్ అన్నారు. ఆదివారం చెవెళ్లలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు హాజరయ్యేందుకు మొయినాబాద్ మండలం నుంచి వందల మంది ఉద్యమకారులు తరలి వెళ్లారు. తొలుత మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఉద్యమ ఉద్యమ ఉద్యమ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు కుమ్మరి రమేష్, మహిపాల్, సోమ అవినాష్ యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్, నర్సిములు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సురంగల్‌లో మొహర్రం వేడుకలు



సురంగల్ గ్రామంలో మొహర్రం వేడుకల దృశ్యం

**మొయినాబాద్, జూలై 30 ప్రభాతవార్త:**

మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొహర్రం పండుగ సందర్భంగా పీర్లను ఉత్సాహంగా ఊరేగించారు. మొహర్రం పండుగ ముందు రోజు నుంచి తెల్లవారే వరకు గ్రామస్తులంతా కలిసి పీర్ల మసీదు వద్ద ఆడపడుచులు బతుకమ్మ ఆటలు జోరుగా ఆడారు. ఉదయం నాలుగు గంటల నుంచి పీర్లను ఎత్తుకుని చిన్న సవారి, పెద్ద సవారి పేర్లతో పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. ముర్తుజా గూడా గ్రామం నుంచి ఆనవాయితీగా వస్తున్నటువంటి సవారీలు, సురంగల్ పీర్లు అలైబలై తీసుకుని అన్ని కలిసి ఊరంతా దప్పుల కోలాటం, సవ్వడితో ఊరంతా మారుమోగింది. సురంగల్ పీరీలు మృతుడు గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న పీర్లు అలైబలై తీసుకుని గ్రామంలో సవారిలా ఊరేగింపును ముగించుకుని తిరిగి సురంగల్ గ్రామానికి వస్తున్న సమయంలో గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున కుండలనీళ్లతో వందల మంది శాఖలు నిర్వహించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

## అటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

-చైర్‌పర్సన్ పసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసరా, జూలై 30 ప్రభాతవార్త:**

అటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాల కార్యక్రమాన్ని 13వ వార్డు ఇంద్రమ్మ కాలనీలో చైర్‌పర్సన్ శ్రీమతి పసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె బ్లీచింగ్ పౌడర్, దోమమల నివారణ మందు, ఆయిల్ బాల్స్ స్ప్రే చేయించారు. దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలందరూ తమ ఇంటితోపాటు ఇంటి పరసరాల్లో పేరుకుపోయిన నీటిని శుభ్రపరచడంతోపాటు పూల కుండిలతో పాటు వివిధ ప్రాంతాల్లో నిండిన నీటిని శుభ్రపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని చైర్‌పర్సన్ పసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పసుపతి రమేష్‌గౌడ్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు, మున్సిపల్ కార్మికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీ సుదర్శన నారాసింహ సహిత మహాలక్ష్మి హవనం హోమం**

**కీసరా, జూలై 30 ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు విఆర్ఆర్ ఎన్‌క్లేవ్‌లో శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం లోక కళ్యాణ అర్థం శ్రీసుదర్శణనారాసింహ సహిత మహాలక్ష్మి వాహనం హోమం పుర్ణాహుతి కార్యక్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గౌరవ కార్మిక ఖాఖ మంత్రివర్యులు మల్లారెడ్డి, శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యరకమంలో చైర్‌పర్సన్ పసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు సురేఖ భాస్కర్‌గౌడ్, వెంకటేష్, రమేష్‌గౌడ్, నరసింహరెడ్డి, మౌనిక నరహరి రెడ్డి, శ్రీహరిగౌడ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, కిరణ్ రాములు, భాస్కర్,ఖాజామియా 14వ వార్డు బిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సాములు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి జూలై30,ప్రభాతవార్త :**

ఆపదలో ఉన్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు.ఆదివారం హైదరాబాద్‌లోని స్వగృహంలో తలకొండపల్లి గ్రామానికి చెందిన పెద్దయ్యకు మంజూరైన 25వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ....ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదుకుంటున్నాయన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా సిఎం సహాయనిధి చెక్కులను ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా అందజేసి ఆదుకుంటున్నట్లు ఆయన చెప్పుకోచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ, పెదయ్య,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఫర్నీచర్ విరాళం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 30, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని స్వాతి అపార్ట్‌మెంటు అసోసియేషన్ వారికి ఎస్వైఆర్ ఫౌండేషన్ వారు ఫర్నీచర్ విరాళంగా అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ సామల యాదిరెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్వాతి అపార్టుమెంటు అసోసియేషన్‌కు వంద కుర్చీలు, 20 టేబుల్స్ ఇతరత్రా ఫర్నీచర్ విరాళంగా అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్వైఆర్ ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను దశల వారిగా కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మున్సిపల్ కౌన్సిలర్ సామల శ్రీలతబుచ్చిరెడ్డి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, స్థానిక నాయకులు జగన్‌మోహన్ రెడ్డి, సామల జైపాల్ రెడ్డి, సామల విజయ్ రెడ్డి, ఎం. అశోక్ రెడ్డి, రంజిత్ రెడ్డి, తిలక్ గౌడ్, సాయిబాబు, సంతోశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



పోచారంలో ఎస్వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో స్వాతి అపార్టుమెంటు అసోసియేషన్‌కు విరాళంగా ఫర్నీచర్ అందజేసిన చైర్మన్ యాదిరెడ్డి.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, జూలై 30, ప్రభాతవార్త :**
ఫరూఖ్‌నగర్ మండలం భీమారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ సయ్యద్ ఖదీర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి రాబో యే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను పూర్తిగా వివరించారు. అనంతరం యువజ న కాంగ్రెస్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిం చిందని ఆయన అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అధికార పార్టీ అసమర్థ పాలనను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వస్తే చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ప్రజలకు మంచి జరగబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండ ల అధ్యక్షుడు గణేష్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచి పూజారి లక్ష్మయ్య, పూజారి సత్యం, నరగామ కమిటీ అధ్యక్షుడు పిట్టల యాదయ్య, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్నయ్య, ఆనుగంటి శేఖర్‌యాదవ్, యాదయ్య, శ్రీశైలం, చెన్నయ్య, శేఖ ర్, వీరయ్య, పిట్టల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫొటోగ్రాఫర్ల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



ఫొటోగ్రాఫర్ల మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్,జులై 30 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా పొటోగ్రాఫర్ పోస్ట ర్ ప్రజా ప్రతినిధులు ఫొటోగ్రాఫర్లతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆవిష్కరించారు. ఆగస్టు 8వ తేదీన శంషాబాద్ లో జరిగే ఈ మహాసభ వాల్ పోస్టర్‌తో పాటు ఎమ్మెల్యేను సభ కు ఆహ్వానించారు. కార్యక్రమానికి జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు లచ్చిరామ్‌నాయక్, ఫొటోగ్రాఫర్ జిల్లా అధ్యక్షులు శివలింగంగౌడ్, ప్రధాన కార్యదర్శి పేరెపల్లి శేఖర్, కోశాధికారి ఎరుపుల మల్లేష్, ఆమన్‌గల్ మండల అధ్యక్షుడు కాడిగె సత్యం, కడ్తాల్ అధ్యక్షుడు శ్రీశైలం, తలకొండపల్లి అధ్య క్షుడు శ్రీనివాస్‌తో పాటు ఆయా మండలాల ప్రధాన కార్యదర్శు లు, కోశాధికారులతో పాటు ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చౌడపూర్ జూలై30,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వాల్యా నాయక్ తండా గ్రామానికిచెందిన మాణిక్య నాయక్ అకాల మృతి చెందాడంతో భౌతిక కాయాని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కొప్పుల మహే ష్ రెడ్డి పరామర్శించారు.అనంతరం అంత్యక్రియలకు 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసి కుటుంబ సభ్యుల కు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొబ్రియ్యా నాయక్,మాజీ ఎంపిటిసి గాంగయ్య నాయ క్,సూర్య నాయక్,గోవింద్ నాయక్,మండల జనరల్ సెక్రెటరీ నరసిం హ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో...**
మండల పరిధిలో గల వాల్యానాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ మాణిక్య నాయక్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పరిగి ఇంచార్జీ కాసాని వీరేష్ మండల అధ్యక్షుడు మాసయ్య ద్వారా కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5వేల అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు క్రిష్ణ,కాసాని యువసేన సభ్యులు,జగన్ నాయక్,గణేష్, గోరేర పాషా,ఉస్మాన్,గ్రామ సర్పంచ్ గొప్ర నాయక్,పాల్గొన్నారు.

## మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

**-మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రీక విజయలక్ష్మి**

**తాండూరు, జూలై 30, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవా లని తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రక విజయ లక్ష్మి పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది వలే తన భర్త స్మారకార్థం శనివారం ఆమె తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో చెట్టుకు పూజలు నిర్వహించారు. ఏడేళ్ల క్రితం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి భర్త కోట్రీక వెంకటయ్య అనారోగ్యంగా ఉన్న సమయంలో తన ఇంటి ముందు భర్తతో కలిసి మొక్కల ను నాటారు. అయితే, వెంకటయ్య మరణానంతరం ఆయన నాటిన మొక్కను బాధ్యతగా పెంచుతూ ప్రతి సంవత్సరం కు టుంబసభ్యులు, బంధువులతో కలిసి మొక్కకు పూజలు నిర్వహి స్తూ వస్తున్నారు. ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ఇంటిముందు ఉన్న చెట్టును అధికారులు తొలగించే ప్రయత్నం చేయగా ఆమె తాండూరు వ్యవసాయ పరి శోధన కేంద్రం శాస్త్రవేత్తల అనుమతితో చెట్టును జాగ్రత్తగా ఇం టి ముందు నుండి తొలగించి వ్యవసాయ పరిశోధన కేంద్రంకు తీసుకువెళ్లి నాటారు. శనివారం తన భర్త పుట్టిన రోజును పుర స్కరించుకొని జ్ఞాపకార్థం బంధువులు, కుటుంబసభ్యులతో కలి సి అక్కడికి వెళ్లి చెట్టుకు బెలూన్లు కట్టి పూజలు నిర్వహించారు.



భర్త స్మారకార్థం చెట్టుకు పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్.

# సిఎం కెసిఆర్‌తో అన్ని వర్గాలకు కష్టాలే



కార్మికుల సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.

**- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్**
**- పారిశుద్ధ్యం కార్మికులకు రూ.10వేలు సహాయం అందజేసిన వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, జూలై 30, (ప్రభాతవార్త) :**
ఎన్నో కష్టాలు పడి ఎందరో త్యాగమూర్తుల బలిదానాలతో ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రంలో తాగుబోతు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారు కష్టాలు పడుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత 20 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యా లం ఆవరణలో చేపడుతున్న కార్మికుల సమ్మెకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ షాద్‌నగ ర్ నియోజకవర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్మికులకు పెద్ద ఎత్తున సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ సమ్మెలో కూర్చున్న కార్మికుల కు పూలమాలలు వేసి వారికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులను నిలువునా మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సాధనే లక్ష్యంగా ఉద్యమం నడుస్తున్న సమయంలో కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ ఏర్పాటు అయిన వెంటనే పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని మాట ఇచ్చి నేడు 9 సంవత్సరాలు గడిచిన ఆ మాట నిలబెట్టుకోలేక పోయాడని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరియైన జీతాలు సహితం ఇవ్వలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుకుపడ్డారు. తెలంగాణ ఏర్పాడితే ధర్నాలు, దీక్షలు ఉండావు అన్న కేసీఆర్ నేడు ఆయన పాలనలో అన్ని వర్గాల వారు వారి హక్కుల సాధన కోసం ధర్నాలు, దీక్షలు చేయాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆయన దుయ్యాబట్టారు. ఎన్నో కష్టాలు పడుతు కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే అధికార పార్టీ సర్పంచుల ముఖ్యమంత్రి కేసీఆర్‌లు వారిపై అవక్కులు చవక్కులు వేస్తు న్నారని, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మికులపై అవాక్కులు చవాక్కులు వేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తు ఊరుకోదని వారి తరుపున పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు చరమగీతం పాడుతామని, రాబోయేది కాంగ్రెస్ పార్టీ పాలన అని అన్ని వర్గాల వారికి సరియైన న్యాయం జరుగుతందని ఆయన కార్మికులకు భరోసా కల్పించారు. ఇకనైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారించి వారికి తగిన జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం దీక్షలో కూర్చున్న కార్మికులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్‌గౌడ్, మైనార్టీ సెల్ హలీం, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, అన్నారం రఘుగౌడ్, వెంకటేష్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, రాములుయా దవ్, మనోహర్‌గౌడ్, ఎస్సీ సెల్ సాయిలు, అంజద్, హైదర్‌గోరి, అప్పరెడ్డిగూడ డిప్యూటీ సర్పంచి సీతారాములు, మల్లేష్, సురేష్, రాజు, నవీన్, లింగారెడ్డిగూడ అశోక్, తుమ్మలపల్లి వెంకటయ్య, ముబారక్, కొండన్నగూడ సురేష్‌గౌడ్, కిట్టు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు, రోడ్ల అభివృద్ధికి మంత్రి మల్లారెడ్డి కృషి

### -ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు నిధులు

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యలు పరిష్కరించి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. దేశంలోని ఎక్కడా లేని విధంగా దేవాలయాలు, సామాజిక భవనాలు, రోడ్లను మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి పరుస్తున్నారని దశాబ్దాల నుంచి జరుగని పనులు ఆయన తన సొంతనిధులు చేయించడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లతో కలిసి పలు వార్డులో పర్యటించారు. గ్రామదేవతల దేవాలయాలు, వివిధ కులసంఘాల భవనాల అభివృద్ధి, సిమెంట్‌రోడ్లు నిర్మాణం చేసేందుకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. 2వవార్డులోని చెట్టేరుకుంట స్మశాన వాటిను భద్రారెడ్డి సందర్శించి బీటీ రోడ్డు వేస్తామని హామీ ఇవ్వగా స్థానిక కౌన్సి లర్ కొమ్మగోని రమాదేవి కూడా తన వంతుగా స్మశానవాటిక రోడ్డులో కరెంట్ స్తంభాలకు తీగలు ఏర్పాటు చేసి ఎల్ఈడీ లైట్లు వేస్తామని తెలుపగా ఆమెను అభినందించారు. 7వవార్డులోని పోచమ్మ గుడి, 8వ వార్డులోని కొండాపూర్‌లో ఎర్రపోచమ్మ, నల్లపోచమ్మ, 9వవార్డులోని ఈడబ్ల్యుఎస్‌కాలనీలో ఎస్‌సీ కమ్యూని టీహాల్ నిర్మాణం, 11వ వార్డులోని బంగారు మైసమ్మ ఆలయం 12వ వార్డులోని పోచమ్మ దేవాలయం, 14వ వార్డులో ఎదులాబాద్‌రోడ్డులోని శ్రీపోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి ఆలయం, 16వవార్డులోని రేణుక ఎల్లమ్మ ఆలయం, 17వ వార్డు లోని బాలాజీనగర్‌లో మూడుగుళ్ల ఆలయం, 18వవార్డులోని పెద్దమ్మ ఆలయా లను అభివృద్ధి చేసేందుకు మల్లారెడ్డి ట్రస్టు ద్వారా పనులు చేయిస్తాని భద్రారెడ్డి తెలిపారు. కేశవనగర్‌లో కాటమయ్య దేవాలయానికి రోడ్డు వేయిస్తామని తెలిపా రు. మొహర్రం సందర్భంగా 14వ వార్డులోని ఆశిర్ఖానా పీర్ల కొట్టాన్ని ఆయన సందర్శించి ఆలంకు దట్టీలు కట్టిన అనంతరం జామామసీదు ఆవరణలో ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలు దేవాలయాల్లో ఆయన అమ్మవా ర్లను దర్శించుకొని పూజలు చేయగా శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్ర మంలో కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లే శ, బేతాల నర్సింగ్‌రావు, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపి టిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యురాలు విమల, సల్లూరి నర్సింగ్‌రావు, లక్ష్మా రెడ్డి, నాయకులు మేకల దాసు, బర్ల అంజనేయులు, బర్ల హరిశంకర్, యాదగిరి రావు, శశికళ, రాజాచారీ, అంజనేయులు, కుతుబుద్దీన్, అబ్దుల్‌అజీజ్, సత్యనారా యణ, నరేశ్, కృష్ణాచారీ, వెంకట్‌రావు, సంజీవ, బాబుచారీ, ఖలీల్‌అక్రమ్, ముర ళీగౌడ్, నాగరాజుగౌడ్, శివ, విజయ్‌గౌడ్, పోచయ్య, రాందాస్, శ్రీశైలం , యాద గిరి, రమేశ్, నంబియార్, కిరణ్, శ్యామ్‌చారీ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్, అంకుశాపూర్, యంనంపేట్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 30, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ యంనంపేట్‌తో పాటు మండలంలోని అవుశాపూర్, అంకుశా పూర్ గ్రామాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించే బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆయా గ్రామ దేవతల గుడులకు తరలివెళ్లి బోనం సమర్పించి మొ క్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు నర్రీ ధనలక్ష్మి, చింతల రాజ శేఖర్, నాయకులు బుచ్చిరెడ్డి, నర్రీ కాశయ్య తదితరులు అమ్మవార్లను దర్శించు కుని పూజలు చేశారు. అవుశాపూర్‌లో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, బీజేపీ మండల నాయకుడు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, డొంకెని బిక్షపతి గౌడ్, అంకుశాపూర్‌లో సర్పంచ్ కె. జలజ, ఉప సర్పంచ్ బాల మణి తదితరులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.



మున్సిపల్ యంనంపేట్‌లో బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



అవుశాపూర్‌లో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కావేరి.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పీఎం మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



కొడంగల్‌లో పీఎం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సీపీఎం నాయకులు

**కొడంగల్,జూలై 30ప్రభాతవార్త**
మణిపూర్ ఘనటకు బాధ్యత వహించి ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.మల్లేష్ డిమాండ్ చేశారు.మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలని సీపీఎం పార్టీ అధ్వర్యంలో ఆదివారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన కార్య క్ర మాన్ని చేపట్టి పీఎం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు మణిపూర్‌లో కాంగ్‌ఫోక్పీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్నా ఇతర మహిళలపై అత్యాచారాలు చేసి హత్య చేసిన ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.బీజేపీ నాయకులు ఎక్కడ మీటింగ్ పెట్టినా భారతమా తకు జై నినాదాలతో ఇస్తూ భారత మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే నిమ్మకు నిరెత్తిన ట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.దేశంలో శాంతి,సామరస్యంతో ప్రజలు జీవించడం అసాధ్యం అవుతుందని గ్రహించాలన్నారు.మణిపూర్ లాంటి పరిస్ధి తి దేశానికి రాకుండా ఉండాలంటే బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సన్నద్దం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బుస్స చంద్రయ్య,ఎం.వెంకట య్య, ఆర్. మహిపాల్,శ్రీనివాస్,బుగ్గప్ప,రామకృష్ణ,అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు రమేష్, దస్తప్ప,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండురంగ కల్యాణం



**తాండూరు టౌన్ జూలై30,ప్రభాతవార్త :**
తాండూరు బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఈ అధిక శ్రావణ మాసం సందర్భంగా పంచ సూక్త హోమాలు,రుక్మిణీ,పాండురంగ కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గరురాజ్ దీక్షిత్,గురురాజ జోషీ,గోనుర్ రాఘవేందర్,హయ్యాల్,దత్తాత్రేయ రావు, మాణిక్ రావు,శ్రీనివాస్ రావు,జోషి పాల్గొన్నారు.

## శ్మశానవాటికకు సిసి రోడ్డు వేసేందుకు ఏర్పాట్లు



చెట్టేరుకుంట స్మశానవాటికకు సిసిరోడ్డు వేసేందుకు శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ రమాదేవి

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని చెట్టేరుకుంట వద్ద ఉన్న స్మశానవాటి కకు సిమెంట్‌రోడ్డు వేసేందుకు పనులు చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా చెరువు పక్కనుంచి స్మశానవాటిక వరకు సిసి రోడ్డు వేస్తామని సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి హామీ ఇచ్చి పనులకు శ్రీకారం చుట్టారు. కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి స్మశా నవాటిక వరకు కరెంట్‌స్తంబాలకు తీగలు వేయించి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం కౌన్సిలర్ రమాదేవి రోడ్డును జేసీబీతో శుభ్రం చేయించి సిసి రోడ్డు వేసేందుకు వీలుగా మట్టి పనులు చేయించారు. ఈకార్యక్రమంలో 2వార్డు బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షు లు జనగామ యాదగిరిరావు, మాజీ వార్డుసభ్యులు విమల, సల్ల శి, స త్యనారాయణ, నర్సింహ్మ, వెంకటేశ్వర్, నీలేందర్,ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పౌరహక్కులపైన అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి పౌరుడు పౌరహక్కుల పైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో మాట్లాడుతూ జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఈ నెల 31న పౌరహక్కుల దినం సందర్భంగా తమ తమ పోలీస్ స్టేషన్ పరిది లోని రెవెన్యూ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ ప్రజలలో పౌరహక్కుల గురించి అవగాహన కల్పిం చాలని ప్రజలకు తమ యొక్క ప్రాథమిక హక్కులపైన అవగాహన కల్పించాలని తెలిపారు.మనమంతా మనుషులమేనని అందరికి ఒకే రకమైన రాజ్యాంగ హక్కులు కల్పించబడ్డాయని జాతి రంగు మతం లింగం భాష హోదాలకు రాజ్యాంగంలో ఎలాంటి తావు లేదని ఆయన గుర్తు చేవారు.ముఖ్యంగా గ్రామాలలో పట్టణాలలోని యువతలో పౌర హక్కులపై అవగాహన లోపించిందని వారిని చైతన్యవంతులుగా తీర్చి దిద్దాలని సమాజంలోని అసమానతలను వివక్షలను రూపుమాపి శాంతి న్యాయం స్వేచ్ఛ అనేవే మానవునికి ముఖ్యమైనవని అన్నారు.ప్రతి గ్రామంలోనూ సివిల్ రైట్స్ డే నిర్వహించాలని ఆయన ఆజ్ఞాపించారు.

## జిల్లెడు గ్రామాన్ని సందర్శించిన అధికారులు



జిల్లెడు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సంరక్షన్ గ్రామిణ 2023 బోర్డును పరిశీలిస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, జూలై 30,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామాన్ని ఆదివారం ఉపాధి హామీ ఏపిడి చరణ్ గౌతమ్‌తో పాటు మండల అధికారులు సందర్శించారు. స్వచ్ సర్వేక్షన్ గ్రామిణ 2023లో భాగంగా గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి తడి పొడి చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహా న తదితర అంశాలను తెలుసుకున్నారు. మండలంలో మాడల్ గ్రామంగా గుర్తించి నట్లు వారు వివరించారు. ప్రభుత్వం నుంచి అమలు అవుతున్న నిధుల వినియో గం గురించి సర్పంచ్ బాబురావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, ఏపిఎం రామస్వామి, ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, పంచాయితీ కార్యదర్శులు సమత, యాదయ్య, నరేష్, జగన్, సిసిలు రమేష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధగ్రామం మక్తాకు చెందిన లబ్దిదారుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సాఎం ఆర్ఎఫ్ చెక్కును అందజే శారు. మక్తాకు చెందిన మానస ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకా నికి ధరఖాస్తు చేసుకుంది. ఈమేరకు మంత్రి మల్లారెడ్డి ద్వారా లక్ష రుపాయలు మంజూరు కావడంతో శనివారం మానస భర్త శ్రీకాంత్‌కు మంత్రి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈకార్ య్రక్రమంలో మాజీ సర్పంచులు బైనగారి సత్తయ్య, బైనగారి నాగరాజు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ తరిణె మహేంద్రాచారీ, నాయకులు శివ కృష్ణన్‌లు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లికి భద్రారెడ్డి పూజలు



ఘణాపూర్‌లో పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో ఆదివారం పోచమ్మతల్లిని సీఎంఆర్ హెల్త్‌సి టి చైర్మన్ చామకూర భద్రారెడ్డి దర్శించుకున్నారు. బోనాల సందర్భంగా స్థానిక బీఆర్ఎస్‌పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆయన ఆలయాన్ని సందర్శించి అమ్మ వారిని దర్శించుకోగా సన్మానం చేశారు. పోచమ్మగుడి ఆవరణలో, స్మశానవాటికు, పవర్‌గ్రిడ్ ఎదురుగా ఉన్నకాలనీకి సిమెంట్‌రోడ్డు వేయాలని కోరగా మల్లారెడ్డి సేవాట్రస్టు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మించడంతో భద్రారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ కౌన్సిలర్ అంజనేయులు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రమేశ్, సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సంజీవ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అర్జున్, వార్డుసభ్యులు పవన్‌నాయక్, మాజీ వార్డుస భ్యులు కృష్ణగౌడ్, నాయకులు శరత్‌గౌడ్, రాజుగౌడ్, సుదర్శన్, రాజు, మహేం దర్, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అధిక శ్రావణ మాసం పూజలు



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**కొడంగల్ రూరల్, జులై 30 ప్రభాతవార్త**
అధిక శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం కొడంగల్ పట్టణంలోని గాడిబావి శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృతభిషేకం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, మనసు క్త హోమం, విష్ణు పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, ఆలయ అర్చకులు కిట్టుస్వామి, లక్ష్మీనా రాయణజోషి, అశోక్‌కుమార్‌కులకర్ణి, శీలాదేవి, రవిబాబుతో పాటు సభాపతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన రేవంత్‌రెడ్డి



కాంగ్రెస్ నాయకుడు చెన్నారెడ్డిని పరామర్శిస్తున్న రేవంత్‌రెడ్డి

**కొడంగల రూరల్, జూలై 30 ప్రభాతవార్తః**
కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి అనారో గ్యంతో హైదరాబాద్‌లోని మేడికోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిం చాలని వైద్యులతో తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెం ట్ ఆనంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్ని విధాల అభివృద్ధిలో ముందుంది

**మేడ్చల్, జులై 30. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపాలిటిలోని 18వ వార్డును అన్ని విదాల అబివృద్ధిలో ముందుందని ఆ వార్డు కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 17వ, 18వ వార్డులకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని సమస్యలను ఒక్కొటిగా పరిష్కరించి అభివృద్ధి పరిచామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి సహకారంతో మిగి లిన అభివృద్ది పనులను త్వరలోనె పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మోహన్‌రావు, శ్రీనివాస్, వెంకటేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపల్ 18వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్